# కళ—కంగాళీ.

శ్రీ రామారాయ్ వర్మ గారు.

ఈమధ్య నాకోమిత్రుడు కొన్నిపత్రికల్ని పంపుతూ ఓనోటీసు ఉత్తరంపంపేడు. ఆ ఉత్తరం కొంచెం వేళాకోళంగా వ్రాస్తూ నీవు ఆంధ్రనటులను, గ్రామఫోను గాయకులను మరామతుచేయదలచితివి కాబట్టినేను ఇందుతో "కుపండితుల కొమ్ము లూడబెరికే నెరజాణను" పంపితిని అని వ్రాసేడు. ఈముక్క చదవటంతోటే చేతిలోపత్రికలు జారిపోయినాయి, వీటిలో ఓపత్రికమీద 'నెర' అని రెండక్షరాలుకనపడ్డాయి. తీసిచూస్తే నెరజాణ. అప్పుడు నెరజాణఅనేది పత్రికపేరు అనుకున్నా. నోటీసుకూడా దీనికి సంబంధించినదే. సరేనని ఈవ్యాసం వ్రాయ సమకట్టేను.

నేను కొంతకాలం తురకదేశంలో ఉండుట చేత కొన్ని లక్షణాలు అబ్బినాయి. అందుచేత ఆఖర్ని వ్రాయవలసినముక్క ముందు వ్రాసి మరీ మొదలు పెట్టదలచేను.

నేటి నాటకములు, గ్రామఫోను రికార్డులు టాకీఫిల్ములు కొంతమందికి ఆనందాన్ని కలుగజేస్తున్నాయి. ఈఆనందం ఏమిటి? ఎందుకు కలుగుతుంది? ఆనందం మనం కలిగించుకుంటేనే కలుగుతుంది. సామాన్లు తెచ్చుకొని పిండివంటలు పులావు చేయించుకుని తింటున్నా, తిన్నా ఆనందం, కోరిన స్త్రీని పొందటం ఆనందం. ఇల్లే అనేకం. స్త్రీనికోరకపోతే ఆనందంలేదు సామాన్లు తెచ్చుకొనక పోతే ఆనందంలేదు. కోరినస్త్రీ జేబులుతడిమినా, వంటవాడు పాడుచేసినా ఆనందంలేదు. ఆఆనందంకూడా ఇటువంటిదే అనాలి. ఇంకా కల్లుతాగినవాడు ఒళ్లుతెలియక ఆనందం అనుభవిస్తూంటాడు. (వాడికిమాత్రం ఆనందం) ఈఆనందానికి నేటినాటకాలు వగైరాలవల్ల కలిగే ఆనందానికి కాస్తయినా తేడాఉండదని నాఅభిప్రాయం. తాగుడు ఆనందాన్ని కలుగజేసినా దానివల్ల కలిగే ముప్పురెండింతలు. ఇల్లే నేను ఉదాహరించే నాటకములవల్ల గ్రామఫోను గాయకులవల్ల కలిగే ఆనందం అసలు నాటకం ఓవిధంగా ఆనందం కోసం చూస్తాం. మరోవిధంగా జ్ఞానంకోసం. ఒక్క జ్ఞానంకోసమే నాటకములంటే ఎవరూ చూడరని ఆనందానికి కూడా నన్నారు పెద్దలు. అబ్బాయి! పంతులుగారు పేపబెత్తంతో వీపు చిట్లగొడుతూ ఉంటారు రేపటినుంచి స్కూలుకు వెళ్లరా అంటే కుర్రాడు పోతాడు? బుజ్జగించి పంపాలి.

కాలేజీ స్కాండ్రిల్, కాలేజీగరల్, టుడే, లేడీడాక్టరు, మిష్టర్ 1936. ఇంకా యిటువంటివన్ని తారుమారైన నాటకములు. నేటిఆంధ్రదేశంలోనే పూర్వం పెద్దపెద్దకావ్యాలు ప్రబంధాలు పుట్టినయి. అటువంటి దేశంలోనే పైనాటకాలు. పండిత ప్రభువగు ఆనందగజపతి పట్నములోనే, నేటికవులకు ఆదర్శ ప్రాయుడైన అప్పారావుగారి పట్నములోనే, నారాయణదాసుగారు, నాయుడుగారు ఉన్నపట్నంలోనే, వెంకటాచలంగారు, దొడ్డమ్మగారు, ఇంకా ఇదేరకం గ్రామఫోను గాయకులు బయలుదేరేరు. నేను ఆంధ్రదేశమునకు మకుటం అనవలసిన విశాఖపట్నంలో, విజ్ఞానమును పెంపొందజేయు విశ్వవిద్యాలయమున్న విశాఖపట్టణములోనే, మానాభిమానములు ఉండవలసిన స్త్రీజాతిలోనే యొక శ్రీమతిగారు ఓడియన్ కంపెనీకి నొక్కి పెట్టను,

కలిపి పిసికి ఎక్కించకు అంటూ ఓరికార్డు ఇచ్చినది. ఈ చెడువాసన గోదావరి, కృష్ణాజిల్లా గాయకులకు తగిలింది.

ఇలదుబాల, రోషనార, మొదలగు హిందూస్థానీ గాయకురాండ్రు రికార్డులకు ఇమిటేషనుగా (అసలు సక్కుభాయి) సక్కుభాయి నాటకము పాటలు బయలుదేరినయి. వీటికిమిటేషను టాకీ సక్కు. తెలుగువాళ్లు (మనం) ఇచ్చిన ఏ తెలుగు రికార్డువిన్నా ఏ మరాటీపాటకో ఇమిటేషను. డ్యాన్సు రికార్డులంటూ మిస్ హరిమతి మొదలగు హిందూస్థానీవాళ్ల రికార్డులు బయలుదేరేవి. వీటికి ఇమిటేషనుగా తెలుగులో డ్యాన్సు రికార్డులు. రికార్డులంతకీ ఓవంతుపాట, మూడువంతులు వాయిద్యం. గ్రామఫోను చవట్లంతా టాకీనటులు. (సినీస్టార్సు) అవుతున్నారు. వీళ్లనుపొగడే అజ్ఞానులు కొందరు.

కల్లుతాగెడివాడు దానివల్లకలుగు ముప్పును తెలుసుకొనక తాగి ఆనందిస్తూ ఉంటాడు. పై నాటకములు, రికార్డులు విని, చూచి, ఆనందించినవారికి కల్లుతాగిఆనందించినవాడికికాస్తయినా తేడాఉండదు. ఇట్లాఅంటే కొందరు తెలివితక్కువచేత నీకేమితెలుసు ? అన్యాయముగాతిట్టున్నావుగాని అంటారు. వారి తెలివితేటలువారు గ్రహించుకోలేరు. ఆధ్రులందరూ అట్టి నాటకములను, గ్రామఫోను రికార్డులను ఆదరించక ఆడబ్బును మరోవిధముగా ఖర్చుపెట్టండి. రాయలుసీనుకు ఇవ్వండి. హిందీటాకీలు, ఇంగ్లీషుటాకీలు, హిందూస్థానీ, మరాఠి రికార్డులు కొనండి. కొంతకాలం బాయ్‌కట్ చేయకపోతే బాగుపడటంకష్టం. చెప్తే వినేరకంకాదు. కాబట్టిమరో విధంగా బాగుచేయుటకు వీలులేనుకాబట్టి బాయ్‌కట్ చేయమన్నది. అంతేగాని ఆంధ్రులను ఆంధ్రుడనగు నేను నిరుత్సాహపరచి దూషించితినని తలచవద్దు. నాలోనూ ఆంధ్రరక్తం ఉండుటచేతను, ఈవిషయములలో కాస్తో కూస్తో అనుభవం ఉండుటచేతను. ఆంధ్రకళలను పెంపొందజేయు తలంపుతో నిష్పక్షపాతంగా వ్రాస్తున్నా. తిట్టుతున్నానని తలంచవద్దు. మరోసారి మరికొన్ని సంగతులు.

## సూరయ్య సూటు.

కుడుపూడి ఆదినారాయణగారు.

సూరయ్యకు సూటు వేయాలని వున్నది. ఎన్నోరోజులనుంచి, కొత్తగా వెంకటరమణ మెడానునుంచి సూటువేసుకొని రావడము సుబ్బయ్యకు మంచి ధైర్యము ఇచ్చింది. అతనే వేసినప్పుడు మనమెందుకు వేయకూడదను కున్నాడు. వెంటనే మంచిరోజు చూసుకొని బజారుకుబయలుదేరేడు. గజము 0-4-0 అణాల రకం, గుడ్డ తీసుకున్నాడు. షావుకారు సలహామీద సూటు కుట్టటానికి రంగూన్‌టైలర్ ఆంజనేయులుగారిని పిలిపించేరు. సూటుకుట్టటానికి సూరయ్యగారి ఆదితీసుకొని, లయినింగుకని, గుండీలకని, అంతా 2 రూపాయలు తీసుకొని టైలరుగారు సూటు కుట్టటము ప్రారంభించేరు. సూరయ్యగారు టైలరుకు ఇవ్వవలసిన డబ్బుఅంతా ఇచ్చేసేరు.

ఆదినం యూనియను ఆఫీసంతా పెద్దహడావిడిగా జెండాలు, తోరణాలు, కట్టేరు, ఒకవోటు మెజారిటీమీద ఎల్లయ్యగారు చైరుమెన్ ఎలక్షనులో గెలిచేరని. ఆసందర్భములో, కంట్రాక్టరులు, మిత్రులు, ఇకముందు కంట్రాక్టరు కాదలుచుకున్న వారు, ఒకటీపార్టీ గంగారావుగారి గానసభ అరేంజిచేసేరు. అంతలో సూరయ్య సూటువేసుకొని వచ్చేటప్పటికి జనంఅంతా గొ